శంభో మహాదేవ

ఆదాయం : 05

వ్యయం: 14

# రాశిఫలాలు

గౌరవం: 06

అ గౌరవం: 05

## శ్రీ నందననామ సంవత్సర 2012 - 2013 సంవత్సర రాశి ఫలాలు

**మీనరాశి** - మీనరాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ఇబ్బందులను అధిగమించి విద్యారంగంలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఆర్థికపరమైన విషయాలు బాగున్నాయి. విలువైన వస్తువులు స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. వాహన యోగం, గృహయోగం అనుకూల పడతాయి. విదేశీయాన సంబంధిత విషయాలు, శుభకార్య సంబంధమైన విషయాలు ముడిపడతాయి. బంధువులలో ఏర్పడిన వైరాలు సమసిపోతాయి. రాజకీయ వ్యాపార రంగాలలోని వారికి బాగుంది. గురుడు ద్వితీయ, తృతీయ రాశి సంచారం, రాహువు, భాగ్యషష్ఠమ స్థాన సంచారం, కేతువు తృతీయ, ద్వితీయ స్థాన సంచారం, శని అష్టమ స్థాన సంచారం ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఈ సంవత్సరము తలపెట్టిన కార్యక్రమాలు మూడు వంతులు సంపూర్ణం అవుతాయి. కుటుంబ పురోగతి బాగుంటుంది. విడిపోయిన వ్యక్తులు తిరిగి కలుస్తారు. విడిపోవాలని భావించిన వ్యక్తులతో సర్దుకుపోతారు. అధికారులతో మంతనాలు, రాజకీయపైరవీలు లాభిస్తాయి. కోర్టు తీర్పులు అనుకూలంగా వస్తాయి. విద్యా సంబంధమైన విషయాలకు అధికంగా ధనాన్ని ఖర్చు చేయవలసి వస్తుంది. చిన్నచిన్న ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదురవుతాయి. పూర్వీకుల పరంగా, పెద్దల పరంగా ఆర్థిక లబ్ది చేకూరుతుంది. వ్యాపారంలో చేసే మార్పుల వల్ల మంచి ఫలితాలు వస్తాయి. మీ ఆధ్వర్యంలో నడిచే సంస్థలపైన దుష్ప్రచారం జరుగుతుంది. పిటిషన్స్ పెడతారు. అపనిందలను సమర్థవంతంగా ఎదుర్కొంటారు. పోటీపరీక్షలలో మంచి ర్యాంక్ సాధిస్తారు. నిలకడ కలిగిన ఉద్యోగం లభిస్తుంది. పిల్లల్ని చదువులకోసం విదేశాలకు పంపే ప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంక్ ఋణాలు లభిస్తాయి. నూతనమైన, ఆకర్షణీయమైన స్కీమ్స్‌లో చేరతారు. రాజకీయ పదవుల కోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తారు. అనుకూల ఫలితాలు సాధిస్తారు. ప్రతిష్ఠాత్మకమైన సంస్థలలో పనిచేయడానికి అవకాశం లభిస్తుంది. ప్రతి విషయంలోను, ప్రతి రంగంలోను గట్టి పోటీ ఎదుర్కొన వలసి వస్తుంది. ఆహారధాన్యాల వ్యాపారం లాభిస్తుంది. వ్యవసాయ సంబంధమైన విషయాలు సంతృప్తి కరంగా ఉండవు. సహోదర, సహోదరీ వర్గంతో సంబంధ బాంధవ్యాలు బలపడతాయి. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. పనికిమాలిన అదనపు బాధ్యతలు అప్పగించబడతాయి. కొన్నాళ్ళు ఉద్యోగంలో అసంతృప్తికర వాతావరణం నెలకొంటుంది. కార్యాలయంలో మీ పనితీరు చాలా మందికి నచ్చదు. ఉద్యోగం చేయడం కత్తిమీద సాములాగా తయారవుతుంది. మీరు చేసే పని ఒకరికి మంచి అనిపిస్తే మరొకరికి చెడు అనిపిస్తుంది. కష్టపడి సాధించుకున్న ఉన్నత పదవి ఎందుకు పనికి రాకుండా పోతుంది. సర్వీసులో వివాదాస్పద వ్యక్తిగా మిగులుతారు. మీడియాపరంగా అపఖ్యాతి గోచరిస్తుంది. కోపాన్ని అదుపులో ఉంచుకోవడం మంచిది. కోర్టు సంబంధమైన కేసులు, పిటిషన్‌లు ప్రధాన ప్రస్తావనాంశము అవుతాయి. స్త్రీలతో వివాదాస్పద అంశాల సర్దుబాటుకు మీరు చేసే ప్రయత్నాలు ఫలించవు. సంవత్సర ద్వితీయార్థంలో పొరపాటు నిర్ణయాలు తీసుకొని తీవ్రంగా నష్టపోయాం అన్నవాళ్ళను దారికి తీసుకురాలేము. చెల్లించిన పన్నులే తిరిగి చెల్లించవలసి వస్తుంది. వ్యాపారంలో నమ్మకంతో మీరు ఇచ్చిన అప్పు సంకటంగా మారుతుంది. సమాజంలో ఇంకా

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

తెలుసుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని ఆశ్చర్యపోతారు. చెవి, ముక్కు గొంతు సంబంధమైన అనారోగ్యాలు బాధిస్తాయి. మధ్యమధ్యలో వైరల్ జ్వరాలు, చెవి,ముక్కు సంబధిత అనారోగ్యాలు కొద్దికాలం ఇబ్బంది పెడతాయి. వ్యాపార వ్యవహారాలలో అయిన వాళ్ళను దూరంగా ఉంచి నష్టపోతారు. ఆర్థిక ప్రయోజనాలను వ్యక్తుల ప్రయోజనాలను వేరు వేరుగా చూడలేని కారణంగా నష్టపోతారు. ఇది మీ బలహీనతగా ఋజువు అవుతుంది. సమాజంలో ప్రతి విషయం ధనంతో ముడిపడి ఉంది. అన్న సాధారాణ విషయం మీరు గ్రహించలేక నష్టపోతారు. ఆప్యాయతలు, పరిచయాలు, స్నేహాలు ఇవి ధనం ముందుపని చేయవని తెలుసుకుంటారు. వివాదాలు లేని చోట ప్రశాంతంగా వున్న వాతావరణాన్ని చెడగొట్టే వ్యక్తులు ప్రధాన చర్చనీయాంశమవు అవుతారు. మీకు ఏమాత్రం పరిచయం లేని వ్యాపారాంలో అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుంది. రాజకీయంగా మిమ్మల్ని దెబ్బతీయాలని మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలు ప్రారంభంలో విఫలం అవుతాయి. కీలకసమయంలో బంధువర్గం సహాయ సహకారాలు లభిస్తాయి. ప్రింటింగ్, ప్రచార సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. ఉన్నచ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంవత్సర ద్వితీయార్థంలో విదేశీ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ విషయాలను పరిగణలోకి తీసుకుని వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకోవాలని నిర్ణయించుకుంటారు. అవార్డులు వచ్చినప్పుడు పొంగిపోవడం, రానప్పుడు క్రుంగిపోవడం కాకుండా ధైర్యంగా కష్టసుఖాలను అహ్వానిస్తారు. సభలు, సమావేశాలు, బహిరంగ సభలు సర్వసాధారణం అవుతాయి. సంతానం వల్ల సమాజంలో మీ కుటుంబ పరపతి పెరుగుతుంది. కొన్ని ముఖ్యమైన విషయాలను గోప్యంగా ఉంచడం వల్ల మేలు జరిగే అవకాశాలు ఉన్నాయి. యంత్ర, వాహన,భూమి సంబంధమైన విషయాలు, వ్యవసాయసంబంధమైన విషయాలు లాభిస్తాయి. ఆదాయానికి మించిన ఖర్చు అదుపు చేయడంలో విజయం సాధించగలుగుతారు. పొదుపు ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంలో బంధువులలో అంతర్గత రాజకీయాలు చికాకు కలిగిస్తాయి. మార్పురాని వ్యక్తులలో మార్పు తీసుకురావడానికి ఇక ప్రయత్నం చేయవద్దు. అంతర్గత రాజకీయ కారణంగా ఒకరికి తెలియకుండా మరొకరికి ఆర్థిక సహాయం చేయవలసి వస్తుంది. ముఖ్యమైన ప్రయాణాలు రహస్య ప్రయాణాలు లాభిస్తాయి. ప్రజా జీవితంలో విశేష ప్రభావం చూపే అంశాలను రాజకీయాలను మీకు అనుకూలంగా మార్చుకొనగలరు. రాని బాకీలు వివాదాస్పదం అవుతాయి. మధ్యవర్తి పరిష్కారం వల్ల లాభం నష్టం లేకుండా బయటపడతారు. దైవానుగ్రహం వల్ల ఒకచోట నష్టపోయిన మరొకచోట లాభపడతారు. సంవత్సర మధ్యకాలంలో జీవితభాగస్వామి ఆరోగ్యం గురించి, పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. విజయవంతం అయ్యే ప్రతి పనికి ఆటంకాలు వస్తాయి. ఏదో విధంగా వాటిని అధిగమిస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటం మంచిది. నిల్వ ఉంచిన ఆహార ధాన్యాల వల్ల లాభపడతారు. సివిల్ కేసులలో తీర్పులు అనుకూలంగా వస్తాయి. ప్రేమ వివాహాల గురించి మీ అభిప్రాయాలు విమర్శలకు దారితీస్తాయి. దూరప్రాంతం నుంచి వచ్చే ఆర్థిక సహాయం వల్ల మీ ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థలు పురోగమనంలో ఉంటాయి. విద్యార్థినీ విద్యార్థులు మేధాదక్షిణామూర్తి రూపు ధరించుట మంచిది. అవివాహితులకు వివాహ కాలం. స్త్రీలతో వైరానికి ముందుకు దూకవద్దు సాధ్యమైనంత వరకు వివాదాస్పద చర్చలకు దూరంగా ఉండండి. పూర్వీకుల ఆస్తి పంపకాలకు సంబంధించి వ్రాసిన డాక్యుమెంట్స్ అస్పష్టంగా ఉంటాయి. అవి విభేదాలకు దారి తీస్తాయి. ఇతరుల మీద మీరు చేసే ఆరోపణలకు సంబంధించిన విషయాల తాలూకు సాక్ష్యాధారాలు లభిస్తాయి. అన్ని విషయాలు మీ అదుపులో ఉన్నట్లుగానే గ్రహగతులు గోచరిస్తున్నాయి. రెండు మూడు నెలలు గృహంలో ఐకమత్యత

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

లోపిస్తుంది. భేదాభిప్రాయాలు చిల్లర తగాదాలు ఎక్కువ అవుతాయి. ఉన్నత ఉద్యోగ ప్రయత్నాలు సంవత్సరం ఫలిస్తాయి. ఆధ్యాత్మిక సామాజిక కార్యక్రమాలలో ఎన్నడూలేనంత ఉత్సాహంగా పాల్గొంటారు. ప్రత్యర్థుల అనైక్యత మీకు లాభిస్తుంది. జల, వాయు, ఆహార కాలుష్యం వలన ఇబ్బందులు ఏర్పడతాయి. ఊహలు, అపోహలు వీడి నిజజీవితంలో బ్రతకడం చెప్పదగిన సూచన. అపార్ట్‌మెంట్ కొనుగోలు విషయంలో ఆచితూచి అడుగువేయండి. చేతి వృత్తి పని వారికి, హోల్‌సేల్ వ్యాపారాలు చేసే వారికి, నిర్మాణ రంగ పనులు చేసే వారికి అనుకూలంగా ఉంది. నూతన బ్యాంక్ అకౌంట్స్ తెరుస్తారు. అధిక శ్రమ చేసి కొంత ధనాన్ని దాచుకోవాలని నిర్ణయించుకుంటారు. ఇతరులు మీకు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవ్వకుండా జాగ్రత్త వహించండి. వైవాహిక జీవితంలో స్వల్ప ఒడిదుడుకులు కొంతకాలం ఇబ్బంది పెడతాయి. మీ హితవు కోరే పెద్దలను అనుమానించి ఆత్మీయులను దూరం చేసుకోవద్దు. హోమియోపతి ఆయుర్వేద వైద్యం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపుతారు. ప్రయాణాలలో వస్తు భద్రతకు సంబంధించి ఎక్కువ జాగ్రత్తలు తీసుకోండి. శుభకార్యాలకు సంబంధించిన విషయ వ్యవహారాలలో సరైన నిర్ణయం తీసుకుంటారు. అనవసరమైన వివాదాలతో కాలయాపన చేసే మీ వారిని ఓ గాడిలో పెట్టడానికి మీరు చేసే ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి. భూమి సంబంధమైన విషయాలు మీకు అనుకూలంగా మారడం వలన మీ సాటివారికి అసూయ పెరుగుతుంది. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి. మీరు చేయాలనుకున్న కార్యక్రమాలు వెంటనే చేయక రహస్య చర్చలు, సంభాషణలు, కాలయాపన చేయడం ద్వారా మానసిక ఆందోళన ఎక్కువై ప్రశాంతత తగ్గుతుంది. కాంట్రాక్టు పనులు లాభిస్తాయి. ఉద్యోగము నుండి బదలీ కొరకు మీరు పెట్టుకున్న అభ్యర్థన ఫలిస్తుంది. టెండర్లు మీకు అతికష్టం మీద అనుకూలిస్తాయి మీరు అందలము ఎక్కించిన రాజకీయ నాయకులు, ఉద్యోగమునకు సిఫార్సు చేసి నియమించిన వారి వలననే కొన్ని ప్రతికూల ఫలితాలు మీకు కలుగుతాయి జాగ్రత్త వహించండి. ఎన్నో అవకాశాలు మీ ముందు ఉంటాయి. ఏది ఎంచుకుంటే మీ జీవితం సాఫీగా నడుస్తుందో! జాగ్రత్తగా పరిశీలించి ఎంచుకోండి. ఓర్పుతో, నేర్పుతో అందరితో కలిసి పనిచేసే ధోరణి అవలంబిస్తారు. విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ మొదలగు వాటి విషయంలో జాగ్రత్త వహించండి. కుటుంబ సమేతంగా సుదూరప్రాంత పుణ్యక్షేత్రలు దర్శిస్తారు. వివిధ ప్రదేశములను, వ్యక్తులను శ్రమించి దర్శించుకుంటారు. అవసరమైన సమాచారము కొరకు ధనమును, పాత పరిచయములను ఉపయోగిస్తారు. ఒప్పందములు, ఒడంబడికలు, సత్వరము నిర్వహించుటయే చాలా మంచిది. సోదర, సోదరీమణులతో గృహ ఆస్తి విషయాలకు సంబంధించిన చర్చలు వస్తాయి. వాయిదా పడుతూ వస్తున్న విషయాలు ఓ పరిష్కారదశకు వస్తాయి. చదువులు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన దూరపు ప్రయాణాలు ఫలిస్తాయి. ప్రజాసంబంధమైన వృత్తులలో ఉన్నవారికి విశేష ఆదరణ లభిస్తుంది. క్రమశిక్షణతో అవకాశములను చక్కగా సద్వినియోగపరచుకోవలసిన కాలము. మీ శత్రువులకు సంబంధించిన ఓ రహస్య సమాచారం మీకు అందుతుంది. కాని అది అంతగా ఉపయోగపడదు. సంతాన ఆధ్యాత్మిక విషయములు మీకు సంతృప్తినిస్తాయి. మీ భార్యవైపు బంధువులకు సహాయం చేస్తారు. వివాహాది శుభకార్యాలలో రాజీలేని ధోరణి అవలంబిస్తారు. కొన్ని బాధ్యతల నుండి కొందరికి ఉద్వాసన చెబుతారు. అస్తవ్యస్తంగా ఉన్న కొన్ని వ్యవహారాలు మీ వ్యక్తిగత ప్రతిభతో చక్కబెడతారు. పాత స్నేహితులతో అప్పుడప్పుడు కాలాన్ని గడుపుతారు. విందులు, వినోదాలలో పాల్గొంటారు. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరము. ఆధ్యాత్మిక వాతావరణం, గురువుల బోధనలు, జ్యోతిష్య శాస్త్రం వంటివని మానసిక ధైర్యం కలిగిస్తాయి. స్వలాభం కోసం మీరు చేసే ప్రయాణాలు ఫలిస్తాయి. ఉన్నత

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

స్థానాలలో ఉన్న అధికారుల ఓర్పు సహనానికి పరీక్షా కాలము. మంచి పనులకు సైతం విమర్శలు ఎదురవుతాయి. రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, లైసెన్స్‌ల పునరుద్ధరణ వంటివి సజావుగా సాగిపోతాయి. గురువు అయిన భార్గవ రాముడు శపిస్తే కర్ణుడు ఎవరికి చెప్పుకుంటాడు. అదే విధంగా పెద్దలు, అయినవాళ్ళు మీకు అన్యాయం చేస్తే ఎవరికి చెప్పుకుంటారు. ఆ బాధ మిమ్ములను వేధిస్తుంది. లీజులు పొడిగించబడతాయి. గతంలో ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభిస్తారు. ఏకపక్ష నిర్ణయాలు మీకు లాభించవు. యోగాసనాలు, మెడిటేషన్ వంటి విషయాలలో ఆసక్తి చూపుతారు. సమాజ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. మధ్యవర్తి సంతకాలు చేయవద్దు. మీ కుటుంబ సభ్యులకు నూతన అవకాశాలు కలిసి వస్తాయి. ప్రాధాన్యత లేని చోట ఉద్యోగం చేస్తున్న వారికి ప్రాధాన్యత సీటు లభిస్తుంది. ఉపయుక్తమైన సర్టిఫికెట్స్, డాక్యుమెంట్స్ యుక్తితో చేజిక్కించుకుంటారు. జ్యేష్ఠ సంతాన పురోగతి బాగుంటుంది. కొన్ని దురలవాట్లను వదిలించుకుంటారు. అందువల్ల ఇంట్లో ప్రశాంతత వాతావరణం ఏర్పడుతాయి. గట్టిగా ప్రయత్నించి రావల్సిన పెండింగ్ బిల్లులను మంజూరు అయ్యేవిధంగా శ్రమిస్తారు. గృహ సంబంధమైన విషయాలకు అధికంగా ధనాన్ని ఖర్చు చేస్తారు. క్రీడలలో నూతన అవకాశాలు అందివస్తాయి. కీర్తి ప్రతిష్టలు సూచిస్తున్నాయి. విదేశాలలో ఉన్న ఆత్మీయ వర్గం ఆకస్మికంగా రావడం జరుగుతుంది. ఇందుకు కారణాలు ఎంత వెతికినా కానరావు. ఏది ఏమైనా మీనరాశి వారి దైవానుగ్రహం అనుగ్రహం పొందండి. శక్తికంకణం చేతికి ధరించడం చెప్పదగిన సూచన. నిత్యం నాగసింధూరం ధరించండి. అన్ని విధాలా మేలు జరుగుతుంది.

**మీనరాశి స్త్రీలకు ప్రత్యేకం -** మీనరాశిలో జన్మించిన స్త్రీలకు ఫలితాలు అనుకూలంగా ఉన్నాయి. విద్యా వ్యాపార సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి.కొంచెం కష్టం మీద విద్యా సంబంధమైన వ్యవహారాలను సానుకూలపరచుకోగలుగుతారు. సామాజిక పరిస్థితులు ఇబ్బంది పెడతాయి. మహోన్నతమైన మీ ఆశయాలు నెరవేర్చుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. పెద్దల ఆశీస్సులు లభిస్తాయి. ఉపాధ్యాయులు, అధ్యాపకులు సహకరిస్తారు. దాంపత్య జీవితంలో విభేదాలు చోటు చేసుకునే పరిస్థితి రావచ్చు. సంతాన సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. సంతాన పురోగతి బాగుంటుంది. పిల్లలను అతిగారాబం చేయడం వల్ల కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. ప్రేమ, పెళ్లిళ్లు వైఫల్యం చెందుతాయి. ఆత్మీయులకు దూరం అవుతారు. అప్పులను సరిదిద్దుకొని ఆత్మీయులకు దగ్గరయ్యే మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. కీళ్లు, కండరాలకు సంబంధించిన అనారోగ్య బాధలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి. అలంకార సామాగ్రి విక్రయాలు, బ్యూటీపార్లర్ మొదలైన వ్యాపారాలు లాభిస్తాయి. మీరాశిలో జన్మించిన స్త్రీలకు గ్రీన్‌కార్డు లభిస్తుంది. వివాహ సంబంధమైన ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతాన సాఫల్య కేంద్రాల వల్ల దొంగస్వామీజీల వల్ల మోసపోతారు. జాగ్రత్త వహించండి. మీరు స్వయం శక్తితో పోటీ పరీక్షలలో విజయం సాధించి మంచి ఉద్యోగము సాధిస్తారు. విలువైన ఆభరణాలు కొంటారు కానీ ధరించరు. దీర్ఘకాలికంగా సంతాన లేమితో బాధపడుతున్న వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. నిష్కారణ అసూయా ద్వేషాలతో బంధువర్గం మీపైన కత్తికడుతుంది. అయినప్పటికీ ప్రతికూల సామాజిక పరిస్థితులను అధిగమించి అనుకూలమైన ఫలితాలను సాధిస్తారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. జీవితభాగస్వామి అని నమ్మిన వ్యక్తి మోసం చేయడం మనోవేదనకు కారణం అవుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో ఉద్యోగపరంగా మంచి స్థిరత్వం లభిస్తుంది. దూరప్రాంతాలలో చదువుకోవాలన్న మీ ఆశ నెరవేరుతుంది. కుటుంబానికి బరువు కాకూడదని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. రాజకీయ

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

పదవులు సంప్రాప్తిస్తాయి. మీ పేరు మీద చేసే వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి. ప్రభుత్వపరంగా రావాల్సిన ఆర్డర్లు చేతికి అందివస్తాయి. మానసికంగా మీకు అశాంతి కలిగించే విధంగా కొందరు వ్యక్తులు ప్రవర్తిస్తారు. అతికష్టం మీద ఈ మానసిక ఒత్తిడి నుండి బయటపడతారు. ముఖ్యంగా కళా, సాంస్కృతిక రంగాలలో నాట్య, సంగీత రంగాలలో రాణిస్తారు. చలనచిత్ర టి.వి. రంగాలలో అవకాశాలు లభిస్తాయి. ఆరోగ్యపరంగా స్వల్ప జాగ్రత్తలు అవసరము. దీర్ఘకాలికంగా అనుకుంటున్న పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. సహోదర, సహోదరీవర్గంతో కొంతకాలం బేధాభిప్రాయాలు వస్తాయి. ప్రతి చిన్న విషయానికి మీపై ఆధారపడే స్నేహవర్గం వల్ల కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయి. కీలక సమయంలో తండ్రికి సహాయపడతారు. పార్శ్వపు నొప్పి ఇబ్బంది పెట్టవచ్చు. కళ్లజోడు అవసరం ఏర్పడవచ్చు. సంతాన విద్యావిషయమై ఆలోచించి మంచి నిర్ణయాలు తీసుకుంటారు. వాళ్ళ మీద ఇతరుల ప్రభావం పడకుండా జాగ్రత్త వహిస్తారు. బహుమతులు గెలుచుకుంటారు. మీ ఆత్మ గౌరవం కాపాడుకుంటారు. సన్నిహితులతో ముఖ్యమైన వ్యక్తులతో సంప్రదించి ఏ కార్యక్రమాలలోనైనా నిర్ణయం తీసుకోండి. ఇంద్రాణీరూపు మెడలో ధరించండి. ప్రతిశుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీమహాలక్ష్మీదేవి పూజ చేయండి. అన్ని విధాలా మంచి జరుగుతుంది.

www.mulugu.com

H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills

Ph: 9014126121, 040-65891748

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved